www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 20, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 182 | పేజీలు: 08 | వెల: 5/



## తెలంగాణలో 'సన్న బియ్యం' సక్సెస్...
# దేశమంతా అమలు చేయండి

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య):
తెలంగాణలో అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతమైందని.. దేశమంతటా ఈ పథకాన్ని విస్తరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో తన అభిప్రాయాలను పంచుకున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని సీఎం వివరించారు. దీంతో పీడీఎస్ బియ్యం రీ సైక్లింగ్ తగ్గిందని, బహిరంగ మార్కెట్లోనూ ధరలు స్థిరపడ్డాయని చెప్పారు.

ప్రజలు తినే బియ్యాన్ని పంపిణీ చేయటంతో ఈ పథకం ఆశించిన లక్ష్యం నెరవేరిందని అన్నారు. తెలంగాణలాగే కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి అన్నారు. గురువారం మిగతా 2లో..

## ఫిజికల్ ఇంటెలిజెన్స్ సిటీగా హైదరాబాద్

- 8 వారాల పైలెట్ ప్రోగ్రాం అమలుకు నిర్ణయం
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో అనలాగ్ ఏఐ సీఈవో కిప్మన్ భేటీ



హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య):
హైదరాబాద్‌నుదేశంలోనే అత్యంత నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం వీలైనంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కుంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం అనలాగ్ AI సీఈఓ అలెక్స్ కిప్‌మన్ సీఎంను కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను చర్చించారు.

ట్రాఫిక్, అర్బన్ ఫ్లడింగ్, సరస్సుల రక్షణ, మిగతా 2లో..

## సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ లారా....
# మోదీ చేసిన అభివృద్ధి మీకు కన్పించడం లేదా?

- కాంగ్రెస్ ఏం చేసిందని ఆ ప్రభుత్వంలో భాగస్వాములయ్యారు?
- 6 గ్యారంటీలు నెరవేర్చిందా? మేనిఫెస్టో హామీలను అమలు చేసిందా?
- నైతికత ఉంటే ఆ పదవులకు రాజీనామా చేసి మాట్లాడండి
- భారత్‌ను ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయడమే మా లక్ష్యం
- ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి చేర్చాం
- మరి మీరు సాధించిందేమిటి?
- అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే.... మతతత్వం అని ముద్ర వేస్తారా?
- మీరు ప్రభుత్వంలో భాగస్వాములపై ఏసీల్లో కూర్చుని అమాయకులను రెచ్చగొట్టి తుపాకులు పట్టిస్తారా?
- రాజ్యాంగానికి వ్యతిరేకంగా తుపాకులు పట్టించి వారు చావులకు కారకులవుతారా?
- మీ మాయమాటలు నమ్మి అమాయకులు అడవుల్లో తిరుగుతూ చస్తున్నారు
- మోదీ అభివృద్ధిని చూసి నక్సలైట్లు లొంగిపోతున్నా.... మీలో మార్పు కన్పించదా?
- కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదాన్ని స్వాగతిస్తున్నా...
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఎన్నికల ముందు దుష్ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు?
- రాష్ట్రంలో ఆర్కే (రేవంత్ రెడ్డి, కేటీఆర్) పాలన కొనసాగుతోంది
- భవిష్యత్‌లో రాజమౌళి దేవుడిని నమ్ముతారని ఆశిస్తున్నా...
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య): అర్బన్ నక్సల్స్, కమ్యూనిస్టు పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌మరోసారి నిప్పులు చెరిగారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని కళ్ళుండి చూడలేని కబోదులని అభివర్ణించారు. అమాయకులను రెచ్చగొట్టి ఆయుధాలు చేతపట్టించి వారు చావులకు కారకులైన అర్బన్ నక్సల్స్ సాధించిందేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందని ఆ పార్టీకి మద్దతిస్తూ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వాములయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్లకు ఏమాత్రం నైతికత ఉన్నా... ఆ పదవులకు రాజీనామా చేసి బయటకు వచ్చి వాస్తవాలు మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఇక్కడి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం బీజేపీ రాష్ట్ర నేతలు జి.మనోహర్ రెడ్డి, ఎస్.కుమార్, డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ శిల్పారెడ్డి, తదితరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. నగరాల్లో, పట్టణాల్లో ఏసీ రూముల్లో ఉంటూ బూటకపు ఎన్‌కౌంటర్ల గురించి మాట్లాడుతున్న సోకాల్డ్ మిగతా 2లో..



## డిసెంబర్ 11లోపు
# నోటిఫికేషన్‌కు ఛాన్స్

- స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నివేదిక
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య):
పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, మిగతా 2లో..

## ఈశాన్య రాష్ట్రాల ప్రజలతో
# కనెక్టివిటీ పెంచుకోవాలి

- భారతదేశంలో తెలంగాణ మీకు మరో ఇల్లు లాంటిది
- 'నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రాన్ని' నిర్మించడానికి భూమి కేటాయిస్తా
- త్రిపుర, తెలంగాణ మధ్య ఈ అనుబంధం ఇలాగే కొనసాగాలి
- హైటెక్స్ లో "తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్" టెక్నో - కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి




హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్ ఉత్సవం... తెలంగాణకు, ఈశాన్య రాష్ట్రాలకు మధ్య ఉన్న ఐక్యతా స్ఫూర్తిని చాటుతుంది. మన దేశ ఈశాన్య ప్రాంతం ఎంతో అందమైనది, విభిన్నమైనది. పర్యావరణ సంపదతో పాటు సాంస్కృతిక చైతన్యం కలిగిన ప్రాంతం ఈశాన్య ప్రాంతం. ఇప్పటికీ ఈశాన్య రాష్ట్రాల్లో వెలుగులోకి రాని అంశాలు చాలా ఉన్నాయి.

ప్రాంతీయ గుర్తింపు విషయంలో ఈశాన్య రాష్ట్రాల పౌరుల బాధను మన తెలుగు ప్రజలం సులభంగా అర్థం చేసుకోవచ్చు. 1970"లు , 80లలో ఉత్తరాది వారు మన దక్షిణాది వాళ్లందరినీ 'మద్రాసీలు' అని పిలిచేవారు. తెలుగువారి కంటూ ప్రత్యేక గుర్తింపు ఉండేది కాదు.తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషలు, సంస్కృతుల మధ్య తేడాను వివరించడం దక్షిణాది వారికి కష్టంగా ఉండేది. అయినా ఎకానమీ పరంగా, సాంస్కృతిక పరంగా, ఇతర రంగాల్లో దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మనం ఈశాన్య రాష్ట్రాల ప్రజలను, వారి సంస్కృతిని మరింత బాగా అర్థం చేసుకోవాలి. వారితో కనెక్టివిటీ పెంచుకోవాలి. మిగతా 2లో..

## కేటీఆర్ విచారణకు
# గవర్నర్ గ్రీన్‌సిగ్నల్


- ఏసీబీకి అనుమతి మంజూరు చేసిన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కేటీఆర్‌పై చార్జిషీటుకు ఏసీబీ సిద్ధం

2లో



## బండి సంజయ్‌కు
# హైకోర్టులో ఊరట

హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య):
కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.



2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కేసును కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు తీర్పుపై సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో తనను ప్రభుత్వం కేసులు, జైళ్లతో వేధించిందని విమర్శించారు.

## నేడు హైదరాబాద్‌కు
# రాష్ట్రపతి రాక

- రేపు తిరిగి పుట్టపర్తికి ముర్ము ప్రయాణం

హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య):
తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది



ముర్ము శుక్రవారం మధ్యాహ్నం 1.10 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఆమె రాజ్ భవన్‌కు వెళ్తారు. మధ్యాహ్నం భోజనం చేసి.. రాజ్ భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత 3:50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి మిగతా 2లో..



## ఖనిజ రంగంలో తెలంగాణ చొరవకు
# నీతి ఆయోగ్ గుర్తింపు

- సింగరేణి సంస్థకు నీతి ఆయోగ్ జాతీయ కమిటీలో చోటు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కమల్లు
- 2,300 మెగావాట్ల థర్మల్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదంపై హర్షం

హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ కార్యాచరణ ప్రారంభించి మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా ముందున్న నేపథ్యంలో దేశవ్యాప్త గుర్తింపును పొందుతుందని, ఇటీవల నీతి ఆయోగ్ సంస్థ ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి కీలక ఖనిజ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి ప్రముఖ స్థానం కల్పించడం దీనికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు.

ఈనెల 19వ తేదీన నీతి ఆయోగ్ ప్రకటించిన జాతీయ స్థాయి కీలక ఖనిజాల గుర్తింపు, అన్వేషణ కమిటీలో సింగరేణి సంస్థ కు ప్రాధాన్యతనిస్తూ ఆ సంస్థ సీఎండీని సభ్యునిగా పేర్కొంటూ ఆఫీస్ మెమొరాండం విడుదల చేసిన నేపథ్యంలో భట్టి విక్రమార్కమల్లు గురువారం ఈ ప్రకటన చేశారు. మిగతా 2లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేపై
# ముగిసిన విచారణ

- పోచారం, అరికెపూడిలతో ముగింపు
- దానం, కడియంలకు మరోమారు నోటీసులు



హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య):
సుప్రీం మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో మిగతా 2లో..

## బీహార్ సిఎంగా
# నితీశ్ ప్రమాణం

- 27మంది మంత్రులు కూడా ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్
- హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

పాట్నా,నవంబరు 20 (వార్త వేదిక సూర్య):
బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## తెలంగాణలో 'సన్న బియ్యం' సక్సెస్...
# దేశమంతా అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.

హోటల్ తాజ్ కృష్ణాలో జరిగిన ఈ సమావేశంలో సీఎంతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సివిల్ సప్లయిస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్టీఫెన్ రవీంద్రతో పాటు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తగిన సహకారం అందించాలని పలు అంశాలను ప్రస్తావించారు. 2024-25 రబీ సీజన్?కు సంబంధించి అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కోటా పెంచాలని కోరారు. పీడిఎస్ కింద సరఫరా చేసిన లెవీ రైస్‌కు సంబంధించిన రూ.1,468 కోట్ల సబ్సిడీ విడుదల చేయాలన్నారు. పీఎంజీకేఏవై అయిదో దశకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 343.27 కోట్ల సబ్సిడీ విడుదల చేయాలని కోరారు. 2024-25 ఖరీఫ్ కస్టమ్ మిల్లింగ్ రైస్ వ్యవధి పొడిగించాలని కోరారు. ఎఫ్‌సీఐ గోదాముల్లో నిల్వ ఇబ్బందులను అధిగమించేందుకు అదనపు బాయిల్డ్ రైస్ ర్యాక్లు కేటాయించాలని, రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిల్వ సామర్థ్యం పెంచుకునేందుకు కేంద్రం సాయం అందించాలని కోరారు. 2025-26 ఖరీఫ్‌లో అత్యధికంగా 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని 80 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులన్నీ సానుకూలంగా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్ అవసరం తగ్గిందని, అందువల్ల మిల్లింగ్‌కు అనువైన ముడి బియ్యం రకాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో మిగులు ధాన్యం నిల్వలను సమర్థంగా నిర్వహించేందుకు ఎగుమతి అవకాశాలను పరిశీలించాలని సలహా ఇచ్చారు.

ధాన్యం సేకరణ లక్ష్యాన్ని80 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని, బాయిల్డ్ రైస్ అదనపు కోటాను కేటాయించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రా రైస్‌కు అనువైన రకాల వరి సాగును ప్రోత్సహించేందుకు రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ఫిజికల్ ఇంటెలిజెన్స్ సిటీగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

వాతా వరణ అంచనా, పరిశ్రమల కాలుష్య నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కరించే మార్గాలను చర్చించారు. 'ఫిజికల్ ఇంటెలిజెన్స్' ఆధారంగా రియల్ టైమ్ సెన్సార్ నెట్వర్క్, స్మార్ట్ సిటీ నిర్వహణ పద్ధతులను అమలు చేసే వీలుందని అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా హైదరాబాద్ సిటీలో ఫిజికల్ ఇంటెలిజెన్స్ను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని నిర్ణయించారు. ఎనిమిది వారాల పాటు ఈ ప్రోగ్రాం అమలవుతుంది.

ఇందులో భాగంగా సీసీ టీవీ వ్యవస్థను రియల్ టైమ్ సిటీ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్‌గా మారుస్తారు. ట్రాఫిక్, ప్రజా భద్రత, అత్యవసర సేవలన్నీ ఏఐ ఆధారిత అంచనాలతో ఒకేచోట సమన్వయం చేస్తారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి లైవ్గా దీన్ని మానిటరింగ్ చేస్తారు. ఈ పైలెట్ ప్రోగ్రాం పూర్తయ్యేనాటికి హైదరాబాద్ దేశంలోనే తొలి ఫిజికల్



ఇంటెలిజెన్స్ సిటీగా మారుతుందనే అంచనాలున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీని పరిశోధన.. సుస్థిర పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను వివరించారు. ఆర్థిక వృద్ధికి సైతం ఫిజికల్ ఇంటెలిజెన్స్ అత్యుత్తమ పరిష్కారాలను అందిస్తుందని కిప్మన్ తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

డిసెంబర్ 8-9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని సీఎం ఆయనను ఆహ్వానించారు.

## సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ లారా....
# మోదీ చేసిన అభివృద్ధి మీకు కన్పించడం లేదా?

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ ఎన్నడైనా లొంగిపోవాలని చెప్పారా? వాళ్లు చనిపోయాక మాత్రం బూటకపు ఎన్ కౌంటర్లని మాట్లాడుతూ పాటలు పాడి శవాలకు నివాళి అర్పించడం తప్ప వాళ్లు చేసిందేమిటి? ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడాలని వాళ్లే ఆందోళనలు చేస్తారు. ఇంకోవైపు అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా తుపాకీ పట్టి నక్సలిజంలో చేరాలని అమాయకులను రెచ్చగొడతారు! ఇదేం ద్వంద్వ నీతి. అసలు వాళ్లకు స్పష్టత, లక్ష్యం ఉందా?

బీజేపీకి ఒక లక్ష్యం ఉంది. బ్యాలెట్ ను నమ్ముకుని బీజేపీ వరుసగా కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. దాదాపు 20 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతోంది. కోట్లాది మందికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్నం. 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చినం. కోట్లాది మందికి ఉచితంగా రేషన్ సహా సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తున్నం. ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి తీసుకొచ్చి అమెరికా, రష్యా, చైనా, జపాన్ సరసన చేర్చినం. మా లక్ష్యం 2047 నాటికి వరల్డ్ నెంబర్ వన్ దేశంగా భారత్ ను మార్చేందుకు వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్నాం... మరి మీ లక్ష్యం ఏమిటి?.

మోదీ సంక్షేమ పథకాలు మీకు కన్పించడం లేదు? మేం చేసిన అభివృద్ధి కన్పించడం లేదు? ఉచిత రేషన్ బియ్యం కన్పించదు. 10 లక్షల మందికి రోజ్ గార్ మేళా పేరుతో ఉద్యోగాలిచ్చినం. గాంధీ ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాం. చిట్ట చివరి వ్యక్తికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలని దీన్ దయాళ్ సిద్ధాంతాన్న అమలు చేస్తున్నాం... మేం ఇన్ని చేసినా మీకు కన్పించదు. మేం చేసిన అభివృద్ధి కన్పించదు. మతతత్వవాదులని ముద్ర వేస్తారు. ఇదేం పద్ధతి?

కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఎగ్గొట్టారు? భూమలిచ్చారా? ఉద్యోగాలిచ్చారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? మహిళలకు నెలనెలా రూ.2500 లు ఇచ్చారా? వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? మరి కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు నచ్చింది ఏమిటి? ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు తీసుకుని భాగస్వాములు అవుతున్నారు.?

ఆయుధం పట్టిన వాళ్లకు ఆనందం ఉండదు. జీవితాంతం టెన్షనే. తిండి తిప్పలు లేక కుటుంబ సభ్యులకు దూరమై అల్లాడుతుంటే అర్బన్ నక్సలైట్లు మాత్రం ఏసీ గదుల్లో ఎంజాయ్ చేస్తూ మావోయిజం వర్ధిల్లాలి... తాడిత పీడిత వర్గాలు ఏకం కావాలంటూ మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపు కుంటున్నారు. చిన్నపిల్లలకు తుపాకులిచ్చి కాల్చమని చెప్పడం ఏం సిద్ధాంతం?

"ఏసీల్లో ఉండి కబుర్లు చెప్పడం సరికాదు... సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీటింగ్‌లు పెట్టడం కాదు. ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలు చేస్తూ పాటలు పాడటంకాదు. మీకు నైతికత, చిత్తశుద్ధి ఉంటే ప్రభు త్వంలో ఉంటూ పదవులు పొందిన వాళు,, కమిషన్ లో, కమిటీల్లో ఉన్న వారు తక్షణమే ఆ పదవులకు రాజీనామా చేయాలి. మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని అడవిలో ఉన్న నక్సలైట్లు గుర్తించి లొంగిపోతున్నారు. మీకు మాత్రం అభివృద్ధి కన్పించదా? అర్బన్ నక్సల్స్ మాటలు వింటుంటే... సీనియర్ కమ్యూనిస్టు నాయకుడొకరు అన్న మాటలు గుర్తుకొస్తున్నాయి. 60 ఏళ్ల తరువాత కమ్యూనిజం గురించి మాట్లాడితే వాళ్లకు మానసిక రోగం ఉన్నట్లే.

### కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ?
### అనుమతిని మేం స్వాగతిస్తున్నాం

మాజీమంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతివ్వడాన్ని మేం స్వాగతిస్తున్నాం.... ఇన్నాళ్లు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ఎన్ని కలకు ముందు ఆరోపించిన సీఎం ఇప్పుడేమంటారు? రాష్ట్రంలో ఆర్కే (రేవంత్ రెడ్డి, కేటీఆర్) పాలన కొనసాతోంది. అవినీతికి పాల్పడే వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ ప్రభుత్వం సహించదు. కచ్చితంగా చర్యలుంటాయి. నేను అభివృద్ధిపై మాట్లాడితే మీడియా ఇవ్వడం లేదు... హిందుత్వంపైనే ఫోకస్ చేస్తున్నారు. భవిష్యత్తులో రాజమౌళి దేవుడిని నమ్మేలా చూడాలని, ఆయన బాగుండాలని కోరుకుంటున్నా.

## నేడు హైదరాబాద్‌కు
# రాష్ట్రపతి రాక

(మొదటి పేజీ తరువాయి)

ఆమె చేరుకుంటారు. సాయంత్రం 4.00 గంటలకు రాష్ట్రపతి నిలయం వేదికగా నిర్వహించే భారతీయ కళా మహోత్సవాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రారంభిస్తారు. తిరిగి సాయంత్రం 6:15 గంటలకు ఆమె తిరిగి రాజ్ భవన్‌కు చేరుకుంటారు. రాత్రి తెలంగాణ రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి ముర్ము బస చేయనున్నారు. 22వ తేదీ అంటే..శనివారం ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఆంధ్రప్రదేశ్ శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తికి బయలు దేరి వెళ్తారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యోత్సవాల్లో రాష్ట్రపతి ముర్ము పాల్గొనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

# కేటీఆర్ విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్

- ఏసీబీకి అనుమతి మంజూరు చేసిన తెలంగాణ గవ ర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కేటీఆర్‌పై చార్జిషీటుకు ఏసీబీ సిద్ధం



**హైదరాబాద్, నవంబరు 20 (వార్త వేదిక సూర్య):** ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పంపిన ఫైలుపై ఆయన సంతకం చేస్తూ, కేటీఆర్‌పై విచారణకు అనుమతి మంజూరు చేయడం సంచలనం సృష్టించింది. ఈ క్రమంలో గవర్నర్ అనుమతి లభించడంతో కేటీఆర్‌పై అభియోగాలు నమోదు చేసి, విచారణ చేపట్టేం దుకు ఏసీబీ అధికారులకు మార్గం సుగమమయింది. విచారణ అనంతరం ఈ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఏసీబీ భావి స్తున్నట్లు సమాచారం.

రవింద్ కుమార్‌పైనా...

ఇదే కేసులో కీలక నిందితుడిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై అభియోగాలు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వం డీవోపీటీకు లేఖ రాసింది. కేంద్రం నుంచి అనుమతి రాగానే అరవింద్ కుమార్‌పైనా ఏసీబీ అభియోగాలు నమోదు చేయనుంది. ఈ- రేసు అంశంలో అరవింద్ బిజినెస్‌రూల్స్‌ను అతిక్ర మించి, కేవలం కేటీఆర్ నోటిమాటగా ఇచ్చిన ఆదేశాలను పాటించారన్న ఆరోపణ లున్న విషయం తెలిసిందే.

## నకిలీ సంస్థలకు విరాళాలు ఇవ్వొద్దు: టిటిడి చైర్మన్



**తిరుమల:** భక్తులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విరాళం ఇవ్వవద్దని టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ హిందు హెరిటేజ్ ఫౌండేషన్,షేవ్ టెంపుల్స్ డాట్ ఆర్గనైజేషన్ పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ మోస పూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. నవంబర్ 29న తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేపై
# ముగిసిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది.

మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. విచారణకు హాజరైతే వేటు పడుతుందని దానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేటు పడితే ఆరు సంవత్సరాల పాటు పోటీ చేయడానికి నో ఛాన్స్. ఈ క్రమంలో రాజీనామా చేసేందుకు దానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రాజీనామా చేస్తే తన పరిస్థితి ఏంటని పార్టీ పెద్దలతో దానం సంప్రదింపులు జరుపనున్నట్లు తెలుస్తోంది.

## బీహార్ సిఎంగా
# నితీశ్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడీయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

# ఈశాన్య రాష్ట్రాల ప్రజలతో కనెక్టివిటీ పెంచుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

అప్పుడే ఈశాన్య రాష్ట్రాలు కూడా అన్ని రంగాలలో మన దేశానికి మరింతగా తోడ్పాటు అందించే రాష్ట్రాలుగా మారతాయి. హైదరాబాద్‌లో ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

సాఫ్ట్‌వేర్, ఫార్మా, హెల్త్‌కేర్, టూరిజం, హాస్పిటాలిటీ, స్టార్టప్‌లు, క్రీడలు వంటి అన్ని రంగాలలో వారు సక్సెస్ అయ్యారు. తెలంగాణ సమాజంతో కలిసిపోయి, ఇక్కడ అభివృద్ధికి తోడ్పడుతున్న వారందరికీ నా ధన్యవాదాలు. భారతదేశంలో తెలంగాణ మీకు మరో ఇల్లు లాంటిది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న భారత్ ఫ్యూచర్ సిటీలో, భారతదేశపు మొట్టమొదటి 'నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రాన్ని' నిర్మించడానికి భూమి కేటాయిస్తామని ప్రకటిస్తున్నాం

ఈ అనుబంధ కేంద్రంలో ప్రతి ఈశాన్య రాష్ట్రం వారి సొంత భవనాలను నిర్మించుకోవడానికి వెసులుబాటు కల్పిస్తాం. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్ , మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాలకు వారి వారి ప్రత్యేక భవనంతో పాటు హాస్టల్ సౌకర్యం, ఆహారం, చేతివృత్తులు, సంస్కృతులు, కళల ప్రదర్శనకు వేదికలు ఉంటాయి. తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ కు కల్చరల్ కనెక్ట్ ఈవేదికగా మొదలైంది. తెలంగాణ సోదరుడు త్రిపుర గవర్నర్‌గా పనిచేస్తున్నారు. త్రిపుర సోదరుడు తెలంగాణ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. త్రిపుర, తెలంగాణ మధ్య ఈ అనుబంధం ఇలాగే కొనసాగాలి.



ఇండియాలో తొలి నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రాన్ని తెలంగాణ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసే ప్రణాళికలను విజయవంతంగా ముందుకు తీసుకెళదాం.."తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్" టెక్నో - కల్చరల్ ఫెస్టివల్ విజయవంతం కావడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు.




తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలను, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 ఉద్దేశాలను దేశంలోని ప్రతి ప్రాంతానికి, ప్రపంచ నలుమూలలకు తీసుకువెళ్లడానికి మీ సహకారం ఉండాలి.

## డిసెంబర్ 11లోపు
# నోటిఫికేషన్‌కు ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించకుండా సిఫారసు చేసింది. డెడికేటెడ్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈనెల 24న హైకోర్టు విచారణకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేయనుంది. ఈనెల 24 లేదా 25న షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 12,733 పంచాయతీ, 1,12,288 వార్డుల్లో డిసెంబరు 16 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. ఇదిలావుంటే వచ్చే నెల డిసెంబర్ 11వ తేదీ లోపు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. గురువారం కామారెడ్డి జిల్లా భిక్కనూరులో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. అనంతరం మండలంలోని బస్వాపూర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా గ్రామ పంచాయతీలకు, తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు ముందుగా నిర్వహించకపోతే మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు ల్యాప్స్ అవుతాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న రిజర్వేషన్ల ప్రకారమే 27 శాతం బీసీ రిజర్వేషన్లతో ముందుకు పోతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. భిక్కనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో రూ.92.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క భూమిపూజ చేశారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. స్వయం ఉపాధితోపాటు వ్యాపార రంగంలో మహిళలు రాణించాలని.. ఇందుకోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తోందన్నారు.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

### 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం

**అమరావతి:** నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రాబోయే 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశాలు ఉండడంతో ఆంధ్రప్రదేశ్‌కు తుపాను ప్రమాదం పొంచి ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడి పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ వాయు గుండంగా బలపడే అవకాశముందని పేర్కొన్నారు. కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రాబోయే 24 గంటల్లో ప్రకాశం, బాపట్ల,కృష్ణా, తిరుపతి, చిత్తూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడవచ్చని తెలిపారు. శని, ఆదివారాల్లో ఓ మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు. అల్లూరి జిల్లా జి.మాడుగులలో4.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది.

## ఖనిజ రంగంలో తెలంగాణ చొరవకు
# నీతి ఆయోగ్ గుర్తింపు

మొదటి పేజీ తరువాయి..

దేశ అవసరాలకు కీలకమైన కీలక ఖనిజాల అన్వేషణను తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా పరిగణిస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రోత్సహిస్తూ ముందుకెళ్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

ఇప్పటికే ఆస్ట్రేలియా, రష్యా, ఘనా వంటి దేశాలతో వ్యాపార విస్తరణ అవకాశాలపై చర్చలు జరుపుతున్నామని, కీలక ఖనిజరంగంలో గల అవకాశాలను అధ్యయనం చేయటానికి ఇప్పటికే ఏజెన్సీలను నియమించుకున్నామని తెలిపారు. ఇటీవల కేంద్రం నిర్వహించిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ కూడా సాధించిందన్నారు.

సింగరేణి ప్రాంతంలోని గుట్టల్లో, ఓపెన్ కాస్ట్ గనుల మట్టిలో, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ మరియు బాటమ్ యాష్‌లో ఉన్న కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తించడానికి, వాటిని వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడానికి గల అవకాశాలపై కలిసి పని చేసేందుకు జాతీయస్థాయి సంస్థలైన ఎన్ ఎఫ్ టి డి సి, ఐఎంఎంటీ, జె ఎన్ ఏ ఆర్ డి డి సి వంటి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. అదే కాకుండా తెలంగాణ ప్రభుత్వ దిశా నిర్దేశంలో సింగరేణి కీలక ఖనిజ రంగంలో అవలంబిస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల అసోం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా కేంద్ర గనుల శాఖకు రాసిన లేఖలోనూ కీలక ఖనిజాల విషయంలో సింగరేణి మోడల్ను స్వీకరించాలని ప్రస్తావించడం మన రాష్ట్ర విధానాలకు జాతీయ స్థాయిలో దక్కుతున్న గుర్తింపుగా భావించవచ్చన్నారు.

అలాగే గ్రీన్ ఎనర్జీ రంగంలోనూ సింగరేణి విస్తరణ కోసం ఎన్టీపీసీ అనుబంధ సంస్థ అయిన ఎన్జీఇఎల్ సంస్థతో కలిసి పని చేయడానికి కూడా ఒక ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు.

### 2300 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లకు
### రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం హర్షణీయం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో రాజస్థాన్ విద్యుత్ ఉత్పదాన్ నిగమ్ లిమిటెడ్ తో కలిసి సింగరేణి సంస్థ 2300 మెగావాట్ల థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పాదనకు కుదుర్చుకున్న ఒప్పందానికి బుధవారం ఆ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఉభయ రాష్ట్రాలకు మేలు చేసే విధంగా మరియు దేశ విద్యుత్ అవసరాలకు తగిన విధంగా సహకరించేందుకు ఈ మెగా ప్రాజెక్టును సంయుక్తంగా చేపట్టామన్నారు.

రాజస్థాన్ రాష్ట్ర క్యాబినెట్ అనుమతి లభించింది కాబట్టి రాజస్థాన్ లోని సోలార్ వ్యాలీలో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌కు కావలసిన స్థలం త్వరగా సమకూరుతుందన్నారు. ఒప్పందంలో భాగంగా మరో ఎనిమిది వందల మెగావాట్ల ప్లాంట్ ను ప్రస్తుత మంచిర్యాల సమీపంలో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్రాంగణంలో ఏర్పాటు చేయనుందని పేర్కొన్నారు. క్యాబినెట్ సమావేశంలో సింగరేణి - రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ ఒప్పందానికి అనుమతి ఇచ్చిన రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వానికి తన అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో సింగరేణిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ను ఆదేశించారు.






## దాతల సహకారంతో అన్నదానం

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 20 (వార్త వేదిక సూర్య):** అమావాస్య సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, బాబూల్‌రెడ్డి నగర్ పరిధిలో ఉన్న సుప్రసిద్ధ శ్రీ పోచమ్మ దేవాలయంలో గురువారం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. దాతల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అన్నప్రసాద కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించి, అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా



దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, “కొలిచేవారికి కొంగు బంగారంగా నిలిచిన పోచమ్మ తల్లి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకుంటూ, ఈ అన్నప్రసాద వితరణలో పాలుపంచుకున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉదార దాతలందరికీ దేవాలయ కమిటీ తరపున మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము” అని పేర్కొన్నారు. అన్నప్రసాదంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులు అమ్మవారి ఆశీస్సులను పొంది సంతృప్తితో వెళ్లారు. అని అన్నారు.

## శబరిమలైలో ప్రత్యేక దర్శనం

**- రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 20 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గురువారం శబరిమలై శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి ప్రత్యేక దర్శనం



చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని దివ్య ఆశీస్సులు పొందారు. నియోజకవర్గం మరియు డివిజన్ ప్రజలందరూ ఆరోగ్యం, ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారి వద్ద ప్రార్థించినట్లు తెలిపారు

## హలో గీత అన్న చలో సూర్యాపేట పోస్టర్ ఆవిష్కరణ

**ఇంటికో మనిషి ఊరికో బండి వచ్చి ఈ సభను జయప్రదం చేయగలరు.....**

**- బస్వాగని మహేందర్ మండల అధ్యక్షులు**

**లింగాల ఘనపురం,నవంబర్ 20 (వార్త వేదిక సూర్య):** లింగాల గణపురం మండలం సిరిపురం గ్రామంలో మండల అధ్యక్షులు బస్వాగని మహేందర్ గౌడ్ ఈరోజు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ఈనెల 28న జరగబోయే గీతన్నల రణభేరి



బహిరంగ సభను ఇంటికో మనిషి ఊరుకో బండి వచ్చి జయప్రదం చేయగలరు అని అన్నారు ఈ కార్యక్రమంలో లింగాల ఘనపురం మండల అధ్యక్షులు బస్వ గాని మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు బుషిగంపల సమ్మయ్య, మరియు రామ్ నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వాగని ఉపేందర్, బి ర్ స్ పార్టీ మండల అధ్యక్షులు బస్వాగని శీనువాస్ గౌడ్, బాల మల్లేష్, బస్వ గాని రమేష్ విట్టల్, పెద్ద ఆంజనేయులు, శోభన్ బాబు, మహేష్,నరేష్, దుబ్బాక యాకయ్య బూడిది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతుల డెయిరీ సాగు మరియు పాల ఉత్పత్తుల విలువ జోడింపు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం

**లింగాల ఘనపురం, నవంబర్ 20 (వార్త వేదిక సూర్య):** లింగాల ఘనపూర్ మండలం సిరిపురం రైతు వేదికలో శాస్త్రీయ పద్ధతుల డెయిరీ సాగు మరియు పాల ఉత్పత్తుల విలువ జోడింపు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం పి.వి.నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం (పీవీన్ ర్ టీ యూ), రాజేంద్రనగర్, హైదరాబాద్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రోజున “శాస్త్రీయ డెయిరీ సాగు మరియు పాల ఉత్పత్తుల విలువ జోడింపు” పై ఆస్ట్రేలియా రాయబారి కార్యాలయం ప్రత్యక్ష సహాయ కార్యక్రమం లో భాగంగా ఒక రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్యంగా గ్రామీణ మహిళలు మరియు యువతలో శాస్త్రీయ పద్ధతుల డెయిరీ సాగు అవగాహనను పెంచడం, పాల ఉత్పత్తుల విలువ జోడింపు ద్వారా ఆదాయ మార్గాలు అనే అంశంపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడా. కె. కొండల్ రెడ్డి, మాజీ రిజిస్టర్ పశువైద్య విశ్వవిద్యాలయం గారు మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో పాడి పశువుల పెంపకం మరియు పాల పదార్థాల తయారీపై పాడి రైతులకు శిక్షణ అవగాహనా కల్పించడం జరిగింది.

డా. ఎం. శశికుమార్, ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి






మరియు డా. ఎం. సాహిత్య రాణి, అసోసియేట్ ప్రొఫెసర్, లైవ్‌స్టాక్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ విభాగం వారు ఖోవా, కలాకండ్, పనీర్, చన్నా, రసగుల్లా, రసమలై, బసుందీ, మజ్జిగ, లస్సీ, ఫ్లేవర్డ్ మిల్క్, వే డ్రింక్స్ వంటి విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై వర్క్‌షాప్‌లు నిర్వహించారు. పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ అవకాశాలపై ప్రాముఖ్యత నిచ్చారు.

శ్రీ జి. రత్నాకర్, ప్రాజెక్ట్ మేనేజర్, సేవాస్ఫూర్తి ఫౌండేషన్, “డెయిరీ రంగంలో గ్రామీణ మహిళల సాధికారత” అనే అంశంపై ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. పాల ఉత్పత్తి, పశుపోషణ వంటి కార్యకలాపాల్లో మహిళల పాత్రను కొనియాడుతూ, శాస్త్రీయ పద్ధతులు, ప్రభుత్వ పథకాల వినియోగం, వ్యాపార నైపుణ్యాల సాధన ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని ప్రోత్సహించారు. కార్యక్రమం ముగింపులో పాడి రైతులకు ధృవపత్రాలు పంపిణీ చేయబడినవి. ఈ శిక్షణా కార్యక్రమం రైతుల్లో కొత్త ఆవిష్కరణల పట్ల ఆసక్తిని కలిగించి, శాస్త్రీయ డెయిరీ సాగు ద్వారా ఆదాయాన్ని పెంచే దిశగా ఒక మంచి మార్గాన్ని చూపించింది. ముఖ్యంగా మహిళల ఆర్థిక సాధికారతకు ఇది ప్రేరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత గారు , గిరిబాబు గారు, విస్తరణ అధికారి,మరియు మహిళా పాడి రైతులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకోవాలి

**సైకాలజీ మోటివేటర్,**
**ఏం ఎన్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ అచ్చుత్ రాజ్**

**హైదరాబాద్,నవంబర్ 20 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ జిల్లా బోరబండ ప్రాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 9 వ తరగతి విద్యార్థులతో సైకాలజీ మోటివేటర్ మరియు ఏం ఎన్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ అచ్చుత్ రాజ్ మాట్లాడుతూ..

విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థులు విజ్ఞానం దిశగా ఆలోచించాలని,పుస్తకాలు మనల్ని జ్ఞానం వైపు నడిపిస్తా యని, చదవుపై అవసరం, ఆసక్తి పెంచుకోవాలని, మెదడులో మంచి ఆలోచనలు అనే మొక్క నాటాలని అవే పూలు పూసి కాయలు కాస్తాయని,గొప్పగా భవిష్యత్తులో ఉంటారని, అమ్మ నాన్నని అర్థం చేసుకోవాలని వారిని బెదిరించకూడదని సహాయం చేయాలని, టీచర్లకు రెస్పెక్ట్ ఇస్తూ క్రమశిక్షణగా ఉండాలని, ఏదైనా అర్థం కాకపోతే అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్ర పాల్గొని అచ్చుత్ చెప్పిన క్లాస్ చాలా బాగుంది విద్యార్థులు చక్కగా విప్పాలని, అభినందిస్తూ మరొక్కసారి విద్యార్థులకు మీ ద్వారా క్లాస్ చెప్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఏం ఎన్ ఎస్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ చక్రవర్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుజనుల జ్ఞాన జాతర-6 పోస్టర్ ఆవిష్కరించిన కేరళ దళిత్ పాంథర్ ఫౌండర్ కె.అంబుజాక్షన్

**హైదరాబాద్,నవంబర్ 20 (వార్త వేదిక సూర్య):** సమాజంలో బహుజనుల జ్ఞాన జాతర వంటి కార్యక్రమాలు విస్తృతంగా జరగాలని కేరళ రాష్ట్ర దళిత ఫాంతర్ ఫౌండర్ కే అంబుజాక్షన్ అన్నారు. హైదరాబాద్లోని బోరబండ లో ఉన్న సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్లో మూమెంట్ 21 నాయకులతో కలిసి ఆయన బహుజనుల జ్ఞాన జాతర పోస్టర్ నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల జ్ఞాన జాతర కార్యక్రమం చాలా మంచి చైతన్యంతో నిర్వహిస్తున్నారని , ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఇంకా విస్తృతంగా రావాల్సి ఉందని అన్నారు. దీనికోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరు మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ,సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న వారే అని సూచించారు. మూమెంట్ 21 నాయకులు మాట్లాడుతూ ఈ జాతరకు మా సహకారాలు అందిస్తామని



భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమార్ దోసల, జనార్ధన్, గోషిక మల్లేష్, స్నేహ, శ్రేష్ఠ, శిరిష, సాయి, సాగర్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు



## శాశ్వత పరిష్కారం ఎప్పుడు?

- డ్రైనేజీ సమస్యతో విసుగెత్తిన స్థానికులు
- డ్రైనేజీ సమస్యను వెంటనే పరిక్షించి శాశ్వత పరిష్కారం ఇవ్వాలి

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 20 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీ ప్రాంతం నుండి ఓల్డ్ కర్నూల్ రోడ్డు ప్రధాన రహదారి వరకు డ్రైనేజీ నీరు నిరంతరం రోడ్డుపైకి ప్రవహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ మార్గం ద్వారా రోజూ వందల మంది ప్రయాణికులు ప్రయాణించడంతో సమస్య మరింత తీవ్రంగా మారింది. స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, “ఇది కొత్త సమస్య కాదు.



తరచూ ఇదే పరిస్థితి ఏర్పడుతోంది వర్షం లేకున్నా డ్రైనేజీ నీరు రోడ్డుపైకి రావడం వల్ల దుర్వాసన, దోమలు, ప్రమాదాలు పెరుగు తున్నాయి” అని పేర్కొ న్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలు కోరుతున్నారు.






## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి

**మండల, బూత్ స్థాయిల్లో ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి**

**కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ, మాజీ ఎంపీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**

**నల్లగొండ, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఒక ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషీ ముఖ్య అతిథిగా హాజరై, రాబోయే ఎన్నికల సందర్భంలో పార్టీ సిద్ధత, బూత్ మేనేజ్‌మెంట్, ప్రజల అనుసంధానం వంటి అంశాలపై కీలక సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా ఎన్నికల ప్రభారి, మాజీ ఎంపీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని, జిల్లా స్థాయి పార్టీ బలోపేతంపై, గ్రామం నుంచి బూత్ వరకు అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికపై స్పష్టమైన దిశానిర్దేశం అందించారు.

ఈ సమావేశానికి జిల్లా ప్రధాన నాయకులు, మండల



అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ వ్యూహాత్మకంగా బలంగా పోటీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి బూత్‌లో ఓటర్లను చేరుకునే ప్రత్యేక కార్యక్రమాల అమలు చేయాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి పార్టీ వేదికగా పరిష్కారం కోసం చురుకైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామం నుండి జిల్లా వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై పార్టీ శ్రేణులకు మార్గదర్శకాలు అందించారు. పార్టీ శ్రేణులంతా ఏకమై, అంకితభావంతో పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రతి బూత్‌లో బీజేపీ ముందంజలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు నిష్పక్షపాతంగా, స్పష్టంగా వివరించే బాధ్యత ప్రతి కార్యకర్తదేనని పేర్కొన్నారు. సమావేశం ముగింపులో మండల మరియు బూత్ స్థాయిల్లో ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ టీ. వీరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం...

**- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య**



**మోత్కూరు: నవంబర్ 20 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర చేనేత కార్మికులకు రూ.1 లక్ష లోపు వ్యక్తిగత రుణాల మాఫీకి రూ. 33 కోట్లు విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనర్సయ్య, పోచం కన్నయ్య లు గురువారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. రైతుల మాదిరిగా నేతన్నలకు రుణమాఫీ చేస్తామని గత సంవత్సరం సెప్టెంబర్ లో ముఖ్యమంత్రి ప్రకటించారని, దాన్ని ఆలస్యంగా నైనా అమలు చేసినందున చేనేత కార్మికులకు రుణ విముక్తి కలుగుతుందన్నారు. రుణమాఫీ, ఇతర చేనేత సమస్యలపై తాము చేనేత జౌళి శాఖ కమీషనర్ శైలజా రామయ్యర్ కు, చేనేత మంత్రికి, ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇటీవల అందజేశామని, సమస్యలపై చర్చించామని వారు వివరించారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు రూ. 48 కోట్లు ఉన్నాయని, ప్రస్తుతం రూ. 33 కోట్లు మాత్రమే విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినందున, మిగతా నిధులను సైతం ప్రభుత్వం విడుదల చేసి నూరు శాతం రుణమాఫీ పూర్తి చేయాలని కోరారు.

రాష్ట్రంలో లక్ష కుటుంబాలు చేనేత వృత్తిపై ఆధారపడి ఉన్నందున, వారి ఉపాధి కోసం 527 చేనేత సహకార సంఘాల అప్పులను కూడా మాఫీ చేసి, బ్యాంకుల ద్వారా క్యాష్ క్రెడిట్ రుణ సహాయం అందించాలని, మూతబడిన సంఘాలన్నింటినీ తెరిపించాలని వారు డిమాండ్ చేశారు..

సహకార చట్టం ప్రకారం చేనేత సహకార సంఘాలకు 2013లో ఎన్నికల నిర్వహించారని, 2018 తో వాటి కాలపరిమితి ముగిసినా ఇప్పటివరకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడం దారుణమన్నారు. . చేనేత సహకార సంఘాల సమాఖ్య "టెస్కో" కు సైతం పాలకవర్గం లేనందున చేనేతల సంక్షేమం పట్టించుకునేవారు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలను ఎన్నిక చేసి ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం "నేతన్నకు భరోసా" పథకంలో జియో టాగ్ మగ్గం వేసే చేనేత కార్మికుడికి ఏడాదికి రూ. 18,000, ఒక అనుబంధ కార్మికుడికి రూ. 6000 చొప్పున మంజూరు చేస్తామని ప్రకటించిందని, ఆ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. చేనేత సంఘాలపై భారం వేయకుండా

టెస్కో ఉద్యోగుల జీతభత్యాలను ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. నేతన్నలకు ఏడాది పొడవునా చేతినిండా పని కల్పించాలని, డిజైన్లు, రంగుల అద్దకం పై శిక్షణ శిబిరాలు నిర్వహించాలన్నారు.

చేనేత వస్త్రాలు కొనుగోలు చేసే వారికి 30% డిస్కౌంట్ ఇవ్వాలని, గుంత మగ్గం స్థానంలో ఫ్రేమ్ మగ్గాలు, ఆధునిక పరికరాలు ఉచితంగా పంపిణీ చేయాలని,, ఇందిరమ్మ పథకంలో చేనేత కార్మికులకు వర్క్ షెడ్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.







## బాలల హక్కులు, వారి పరిరక్షణ బాధ్యత

# తల్లిదండ్రులు... అధికారులదే..!

**యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబర్ 20 వార్తా వేదిక సూర్య**
బాలల హక్కులు, వారి పరిరక్షణ బాధ్యత తల్లిదండ్రులు, అధికారుల పై ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు, వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం. మరియు అంతర్జాతీయ బాలల పరిరక్షణ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పిల్లలు వారి అభిలాష ప్రకారం వారిని ముందుకు తీసుకువెళ్ళడం, ప్రోత్సహించడం తల్లి దండ్రుల బాధ్యతని , పిల్లల హక్కులు. రక్షణ విషయాలాలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపైన మరియు సమాజం పైన ఉన్నదని తెలిపారు .అనంతరం పిల్లలకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బాలలు బంగారు భవితకు పునాదని జిల్లా సంక్షేమ శాఖ తరపున బాల్య వివాహలు ఆపి కౌన్సెలింగ్ చేస్తున్నారని అన్నారు.

జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు మాట్లాడుతూ పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదన్నారు. ఆపరేషన్ స్మైల్,ముసా?న్ ద్వారా పని చేసే పిల్లలను రెస్క్యూ చేసి తిరిగి పాఠశాలలో జాయిన్ చేస్తున్నామని, వారిని పనిలో పెట్టుకున్న వ్యక్తులపై శిక్ష, జరిమానాలు విధిస్తున్నామన్నారు. పిల్లల హక్కుల గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన ఉండాలని. తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో. సిడబ్ల్యుసి కమిటీ మెంబర్లు . శివరాజ్. రుద్రమ దేవి. మల్లేశం. ఇస్తారీ . సిడిపిఓలు శైలజ. సమీరా. బీ ఆర్ బీ. కో ఆర్డినేటర్. అనంత లక్ష్మి..జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది.డీసీపీయు యూనిట్.గ్రేస్ కమీషన్ . గ్రేట్ కమీషన్. ఆదరణ. శాంతి నిలయం. ప్రభుత్వ బాల సదనం. జీవన జ్యోతి. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్. పిల్లలు . స్కోప్ ఎన్ జీవో సోమ నర్సయ్య,తదితరులు,పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తాం...

## సెల్ ఫోన్లు పక్కన పెట్టి పుస్తకాలను చదవాలి : ప్రభుత్వ విప్పు బీర్ల, ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):**
గ్రంథాలయాలలో కావలసిన పుస్తకాలను ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు అన్నారు. గురువారం నాడు జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తి అధ్యక్షత వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నిత్యం సెల్ఫోన్లలో నిమగ్నమై కాలాన్ని వృధా చేస్తున్న యువత గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా నైనా రెండు రోజులపాటు గ్రంథాలయాలను సందర్శించి పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

సెల్ ఫోన్లు చూడడం వల్ల జ్ఞానం రాదు. పుస్తకాలు చదవడం వలన ప్రపంచ జ్ఞానాన్ని పొందడంతో పాటు మేధావులు విద్యావంతులు విషయపరిజ్ఞానం తెలుసుకున్న వారవుతారని అన్నారు. గ్రంథాలయాలు దేవాలయాలని మన భవిష్యత్తును నిర్దేశించే జ్ఞాన కేంద్రాలు గ్రంథాలయాలని పేర్కొన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వస్తువులకు, సోషల్ మీడియాకు యువత దూరంగా ఉండాలని గ్రంథాలయాలను డిజిటల్ చేయాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా కేంద్ర గ్రంథాలయం తో పాటు శాఖ గ్రంథాలయాలను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్ నివేదిక చదివి వినిపించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులందరినీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డైరెక్టర్లు శాలువాలతో సన్మానించి మెమొంటోలను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ



బాబురావు వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, బిజెపి టౌన్ ప్రెసిడెంట్ రత్నపురం బలరాం, మాజీ గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్, శెట్టి బాలయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పింగల్ రెడ్డి, బట్టు రామచంద్రయ్య , బాలేశ్వర్, బీబీనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీ సత్తి రెడ్డి, వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**కోరుట్ల నవంబర్20(వార్తా వేదిక సూర్య):**
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బీర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో పోలీస్ కళాబృందం వారు సైబర్ క్రైమ్,గంజాయి నిర్మూలన,మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

కార్యక్రమం భాగంగా ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.

తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయసహకారులు



ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమాన స్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో,ఎస్ఐ చిరంజీవి పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## భీమలింగం వద్ద ప్రత్యేక పూజలు, లక్ష దీపార్చన

**వలిగొండ, నవంబర్ 20(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సంగెం గ్రామంలో భీమలింగం వద్ద గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి నారాయణ విజయ్ శర్మ వారి ఆధ్వర్యంలో సుమారు 101 జంటలు సత్యనారాయణ వ్రతం, లక్ష దీపార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల మల్లయ్య పబ్బతి మల్లేశం కుమ్మరి యాదగిరి వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ చింతాకుల నాగరాజు మాజీ సర్పంచ్ కిసరి రాంరెడ్డి కాసుల కృష్ణ, నోముల జంగారెడ్డి, కిరణ్ రెడ్డి, వెంకట్రావు, ఎలుకపల్లి నరసింహ, వరికుప్పల మధు, బద్దం రాఘవరెడ్డి, నోముల మాధవరెడ్డి, జక్కుల వెంకటేశం, కపిల వంశీ, కాసుల శ్రీకాంత్, కిరణ్ రెడ్డి, హెూటల్ బన్నీ, గ్రామస్తులు భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయంలో అన్నదానం

**భువనగిరి/వార్త వేధిక సూర్య:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్ బి నగర్ భహార్పేట్ లోని పెదమ్మతల్లి దేవాలయం కార్తీకమాసం అమావాస్య రోజున ముధిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎనబోయిన జహంగీర్ అధ్వర్యంలో అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.పిట్టలకొండయ్య



జ్ఞాపకార్థం కొడుకుకోడలు పిట్టలమహేశ్వరి కనకయ్య అన్నదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముధిరాజ్ సంగం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ,రాష్ట్ర సెక్రటరీ పెంటనర్సింహ, ఉడుత భాస్కర్ ,బరిగే శంకర్,పోతరాజుల రవీంధర్, కొలుపుల గణేష్ ,కొలుపుల నర్సింహ ,ఎనబోయినశేఖర్,ప్రవీణ్, బోయిని కృష్ణ, కూర గోపాల్,సాధం రాజు,గుండేటి హరిబాబు,బూస కృష్ణ,నాగమణి ,లక్ష్మి,రాములమ్మ, మెడబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఐ సి హైదారాబాద్ డివిజన్ సీబీ -19 టాప్ ఎజెంట్గా విరవెల్లి వాసి తోటకూర లింగస్వామి

**లింగస్వామిని సన్మానించిన ఎల్ఐసి సీఈఓ దొర్రై స్వామి**

**రానున్న రోజుల్లో మరిన్ని పాలసీలు అందిస్త - లింగస్వామి**

**యాదాద్రి భువనగిరి/వార్తా వేదిక సూర్య :**
లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ అఫ్ ఇండియా సిటీ బ్రాంచ్ హైదరాబాద్ డివిజన్ లో అతి తక్కువ సమయంలో పెద్దమొత్తం ప్రీమియంతో పాటు పాలసీలు చేసి హైదరాబాద్ డివిజన్ నుండి సిబి -19 టాపర్ ఏజెంట్ గా యాదాద్రి జిల్లా వీరవెల్లి గ్రామానికి చెందిన తోటకూరి లింగస్వామి నిలిచాడు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కారిక్రమానికి ముఖ్య అతిథిగా భారతదేశం ఎల్ఐసి సీఈఓ దొర్రై స్వామి, ఎల్ఐసి



అడ్వైసర్ తోటకూరి లింగస్వామిని సన్మానించారు. లింగస్వామి మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి ఇంటికి జీవితభీమా సదుపాయం కల్పించాలని ఉదేశ్యం తో పని చేస్తున్నామని అన్నారు. అలాగే ఈ అవకాశం కల్పించిన నా పాలసీ హెూల్డర్ కి,సౌతసెంట్రల్ జోనల్ మేనేజర్ పూణీత్ కుమార్,సంధ్య రాణి , ఎం ఎం ప్రసాద్ రావు, డెవలపమ్మెంట్ ఆఫీసర్, జెల్లీ బాలరాజ్ లకు ధన్యవాదములు తెలియజేశారు.రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా పని చేస్తూ ఇంకా పాలసీలు చేస్తానని అన్నారు. నిరుద్యోగ యువత కూడా ఎల్ ఐ సి ఎజెంట్ లు గా చేరి పార్ట్ టైం పని చేసుకుంటు ఆర్థికంగా మెరుగు అయ్యే ఛాన్స్ ఉందని వినియోగించుకోవాలని కోరారు.







## జాతీయ స్థాయి త్రో బాల్, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ముత్తిరెడ్డిగూడెం క్రీడాకారులు

మోటకొండూరు/వార్త వేధిక సూర్య :
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి ఆశిష్ జాయ్ తండ్రి మదాను బాలస్వామి,జాతీయ స్థాయి అండర్ 19 త్రో బాల్. దండ్ల ఎలేందర్ తండ్రి మల్లేష్ అండర్ 14 వాలీబాల్ రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు .వాలీబాల్ నవంబర్ 26 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి క్రీడలు పెద్దపెల్లి జిల్లాలో ,త్రో బాల్ జాతీయస్థాయి డిసెంబరు 5 నుండి 7వ తేది వరకు మహారాష్ట్ర లో జరగనున్న పోటీల్లో వీరు పాల్గొననున్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి..

కోరుట్ల,నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):
కోరుట్ల మండలంలోని మాధపూర్ గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార శాఖ సహకారంతో రైతులకు ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తీరణ అధికారి అన్వేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైటులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని దీనికి గాను ప్రభుత్వం పెద్దఎత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహకాలు ఇస్తుందని ఒక ఆయిల్ పామ్ మొక్క ఖరీదు 213 రూపాయలు ఉంటుందని సబ్సిడీ పోను రైతులు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని ఈ అవకాశాన్ని, రైతులు



సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అలాగే ఆయిల్ పామ్ పెట్టిన రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు సబ్సిడీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని అన్నారు, ఈ పంటకి చీడపీడల సమస్య చాలా తక్కువ అని వడగండ్ల వానకి ఎటూవంటి నష్టం ఉండదని, కోతుల సమస్య కూడా ఈ పంటకు ఉండదని, ఆయిల్ పామ్ లో అంతర పంటలైన కోకో, వక్క వంటి పంటలు పెట్టుకోవడం వలన ఒకే భూమిలో అధిక ఆదాయం పొందవచ్చని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు, సంప్రదాయం పంటల సాగుకు బదులుగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక లాభాలు పొందవలసిందిగా కోరుతూ, ఉద్యాన శాఖకి వెంటనే దరఖాస్తులు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఈఓ రాఘవేంద్ర , ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ సీఈఓ రాజేందర్ , రైతులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్ల వద్ద రాత్రివేళ ప్రజలకు ఇబ్బంది కలగకూడదని హైమాస్ లైట్ల ఏర్పాట్లు

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

కోరుట్ల, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):
కోరుట్ల పట్టణ 13వ 17వ వార్డులలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులతో కలిసి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు గారు. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు గారు మాట్లాడుతూ






కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా ప్రధాన కుడళ్ళ వద్ద ప్రజలకు రాత్రి వేళలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో హైమాస్ లైట్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోగ్రాభి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడికి రాని విద్యార్థి ఇంటికి కలెక్టర్

### అమ్మ అనారోగ్యంతో ఆసుపత్రికి.
### నాన్న మేస్త్రి పనికి.
### అందుకే రావట్లేదు సార్...

యాదాద్రి భువనగిరి, నవంబర్ 20 వార్తా వేదిక సూర్య
పాఠశాలకు హాజరు కాని పదవ తరగతి విద్యార్థిని సుస్మిత ఇంటికి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వెళ్లి రాకపోవడానికి గల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

గురువారం భువనగిరి మున్సిపాలిటీ లో గల సింగన్న గూడెం లోని ఇందిరమ్మ కాలనీ లో నివాసం ఉంటున్న బానోతు సుస్మిత ఇంటికి నేరుగా వెళ్లి ఎందుకు రోజు స్కూల్ కి వెళ్లడం లేదని సుస్మిత ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సుస్మిత ఇంట్లో పరిస్థితి పై ఆరా తీశారు. ఇంట్లో వాళ్ళ అమ్మ గారికి ఆరోగ్యం సరిగా లేదని , నాన్న మేస్త్రి పనికి వెళతారని,అమ్మ కి తోడుగా ఎవరు లేకపోవడం వలన ప్రతి రోజు బడికి వెళ్లలేక పోతున్నానని కలెక్టర్ కు వివరించిన సుస్మిత. కలెక్టర్ సుస్మిత ఇంటికి వెళ్లిన సమయంలో వాళ్ల అన్నయ్య అమ్మ గారిని తీసుకొని ఆసుపత్రికి వెళ్లడం జరిగిందని సుస్మిత కలెక్టర్ కు తెలిపారు.

మీ ఇంట్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేను చూసుకుంటానని హామీ ఇచ్చారు.నువ్వు మాత్రం రేపటి నుండి రోజు తప్పని సరిగా స్కూల్ కి వెళ్ళాలని, మంచిగా చదువుకోవాలని అన్నారు.



విద్యార్థిని స్కూల్‌కి రాని రోజు ఇంటి వద్ద నుండి చదువుకోవడానికి సదుపాయాలు సరిగా లేవని తెలుసుకొని సాయంత్రం లోపు స్టడీ చైర్. రైటింగ్ పాడ్ పంపించడం జరుగుతుందని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

కోరుట్ల, నవంబర్20: (వార్తా వేదిక సూర్య):
మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్, రాఘవపేట్ ఓబులాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహణ, సౌకర్యాలు ధాన్యం వాహనాల రాకపోకలను పరిశీలించి, ట్రక్‌షీట్లలో నమోదైన ధాన్యం వివరాలను తనిఖీ చేసి, గత సారి వచ్చిన వడ్లతో పోల్చి ప్రస్తుత సీజన్ రికార్డులను విశ్లేషించారు. రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి





తెలుసుకున్నారు.ఇప్పటి వరకు చేరిన మొత్తం ధాన్యం,ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉంది అనే అంశాలను సమీక్షించారు. కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా వేగవంతమైన కొనుగోలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే రైస్‌మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని, లారీ రవాణాలో ఎలాంటి షార్టేజ్ లేకుండా నిశితమైన




పర్యవేక్షణ ఉండాలని అన్నారు.ధాన్యం బరువు కొలతలు,తేమ శాతం పరీక్షలు, సంచుల సీలింగ్, రసీదుల జారీ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులకు త్రాగునీరు, నీడ, టోకెన్ వ్యవస్థ, రద్దీ తగ్గించే చర్యలు వంటి సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని సూచించారు.అధికారులు నిరంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ, సెంటర్ ఇంచార్జి లతో సమన్వయం చేసుకుంటూ కొనుగోలు సజావుగా జరిగేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీసీఓ మనోజ్ కుమార్, ఎంఆర్ఓతో పాటు సంబంధిత శాఖ అధికారులందరూ పాల్గొన్నారు.

# ఈనెల 22న గీత పని వారల రాష్ట్రస్థాయి సదస్సుని జయప్రదం చేయండి

### గీత పని వారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర, రమేష్ గౌడ్

రామన్నపేట:నవంబర్ 20(వార్తా వేదిక సూర్య):
రామన్నపేట మండల కేంద్రంలోని గౌడ సంఘం కమిటీ హాల్ దగ్గర గీత పనివారల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు, ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా సహయ కారదర్శి ఎర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ఇంతకుముందు ఉన్న జీవోల ప్రకారం గీత పని వారల సమస్యలైనా చనిపోయిన వారికి ,శాశ్వత వికలాంగులకు ఎక్స్‌గ్రేషియో లను విడుదల చేయాలని, 50 సంవత్సరాలు నిండి మూడు నాలుగు ఏళ్లు అవుతున్నా గీత పని వాళ్లకు పింఛన్లను ఇంకా మంజూరు చేయలేదని, భర్త చనిపోతే భార్యలకు పింఛన్లను పునరుద్ధరణ చేయలేదని, 560 జీవో ప్రకారం 5 నుంచి 10 ఎకరాలు ప్రతి గీత సొసైటీకి ఇవ్వాలని, కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఐదు లక్షలను 10 లక్షలకు పెంచుతానని 2000 ఉన్న పింఛన్ ను 5000 చేస్తానని ,ప్రమాదకరమైన గీత వృత్తిలో తాటిచెట్టు ఎక్కి పడి చనిపోకుండా ఉండడానికి ప్రతి ఒక్కరికి సేఫ్టీ కిట్లు పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్రవ్యాప్త సదస్సు బషీర్



బాగ్‌లోని ప్రెస్ క్లబ్ లో 22న జరుపుతున్న సదస్సుకు గీత పని వారలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. కరపత్రం విడుదల చేసిన వారిలో గీత పని వారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీతపని వారల సంఘం సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య,లగ్గొని యాదయ్య, బాలగోని నరసింహా, గంగాపురం యాదయ్య, కూనూరు కృష్ణ, చెరుకు శివరాజ్,గంగాపురం సైదులు, వీరమల్ల ముత్తయ్య, పల్లె మల్లేష్, వీరమల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

కోరుట్ల, నవంబర్20: (వార్తా వేదిక సూర్య):
కోరుట్ల నియోజకవర్గం పట్టణం లో సినారె భవన్లో గురువారం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గారు విచ్చేసి కోరుట్ల మండలానికి సంబంధించిన 40 ఇందిరమ్మ ఇండ్లను ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోరుట్ల నియోజకవర్గానికి కేవలం 600 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేశారని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోరుట్ల నియోజకవర్గానికి ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇండ్ల ప్రొస్టింగ్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. గతంలో స్వర్గీయ మాజీమంత్రి జువ్వాడ రత్నాకర్ రావు కోరుట్ల పట్టణంలో సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లను అందజేసిన విషయాన్ని జువ్వాడి నర్సింగ్ రావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందని కావున ప్రోసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు గురువారం రోజున పత్రాలు తీసుకున్న వారిలో ఎవరు ఇంటి



నిర్మాణం త్వరగా చేపడితే వారికి ఆడబిడ్డ కట్నం గా 10,116/ రూపాయలు అందజేస్తానని జువ్వాడి నర్సింగ్ రావు తెలిపారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని నియోజకవర్గంలోని లబ్ధిదారులు అందరికీ చీరల పంపిణీ చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఆర్థిక సహాయం అందజేత

**గట్టుప్పల, నవంబర్ 20(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో ఇటీవల పగిల్లా శంకరయ్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గురువారం మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్ 5000.బిఆర్ఎస్ గ్రామా శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య 5000 వేల రూపాయలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తీరందాసు ఆనంద్, చేరుపల్లి కృష్ణ, పగిల్లా శంకర్,కర్నాటి అబ్బయ్య,గజావెల్లి లక్ష్మయ్య,కర్నాటి వెంకటేశం,పున్న ఆనంద్, జెల్లా వెంకటేశం,పగిల్లా హనుమంతు,వెంకటేశం,పెదగాని మనోజ్, చిలువేరు అయోధ్య,తదితరులు పాల్గొన్నారు

## కురుమ యూవచైతన్య సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బండ శ్రీకాంత్ కురుమ నియామకం

**గట్టుప్పల్, నవంబర్ 20(వార్త వేదిక సూర్య):**
కురుమ యువచైతన్య సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గట్టుప్పల మండలంలో తెరటపల్లి గ్రామానికి చెందిన బండ శ్రీకాంత్ ను గురువారం హైదరాబాద్ లో జరిగినటువంటి కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ వారికి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బండ శ్రీకాంత్



కురుమ మాట్లాడుతూ కురుమలకు కురుమ కార్పొరేషన్, రాజకీయంగా కురుమల వాటా కోసం, మరియు కురుమ కులస్థుల హక్కుల సాధన కోసం, కురుమ కులస్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు... తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ స్థాయి నాయకులందరి అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

## కొండమల్లేపల్లిలో సాయి సిద్ధార్థ స్కూల్ నందు బ్రాహ్మణులకు సమారాధన కార్యక్రమం

**దేవరకొండ, నవంబర్ 20(వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి పట్టణంలో గల సాయి సిద్ధార్థ స్కూల్ ఆధ్వర్యంలో కార్తీక మాసం అమావాస్య రోజున బ్రాహ్మణ సమారాధన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం సభ్యులు పరమేశ్వరునికి అభిషేకం, అర్చన చేయడం జరిగింది. అందులో భాగంగా దేవరకొండ నియోజక



వర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ మాట్లాడుతూ వన సమారాధన కార్యక్రమం సాయి సిద్ధార్థ పాఠశాల వారు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పరమేశ్వరుని కృప అందరికీ ఉండాలని కోరారు స్థానిక పురోహితులు పాల గణపతి శర్మ , పాల సదాశివశర్మ, దేరం జయప్రకాష్ వారి ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పాఠశాలలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. పరమశివునికి వృద్ధాభిషేకం చేయడంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సభ్యులు పాఠశాల యాజమాన్యం సభ్యులు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఆమనగంటి రాజశేఖర్ రావు, ఊట్కూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజు, ప్రసాద్, రమేష్, రాణి తదితరులు పాల్గొన్నారు

## నవంబర్ 26న భారత రాజ్యాంగం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**దేవరకొండ, నవంబర్ 20(వార్త వేదిక సూర్య):**
నవంబర్ 26న భారత రాజ్యాంగం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు మరియు డిండి(గుండ్లపల్లి) మండల అధ్యక్షులు పేరుమల్ల అనిల్ కుమార్ గార్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల నవంబర్ 26వ తేదీన దేవరకొండ స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగం



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం నాయకులకు వివిధ మండలాల అధ్యక్షులకు గ్రామ శాఖ అధ్యక్షులకు కార్యకర్తకు పిలుపునిచ్చారు.

# కొండ భీమనపల్లి సహా నియోజకవర్గంలోని అన్ని పీఏసీఎస్ కేంద్రాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- ఎమ్మెల్యే నేనవాత్ బాలు నాయక్**

**దేవరకొండ, నవంబర్ 20(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆవరణలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. అనంతరం వడ్ల నాణ్యతను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట దిగుబడికి సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ముఖ్యమైన గ్యారంటీ "రైతు భరోసా"ను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ, ఈ రబీ సీజన్‌లో నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని పీఏసీఎస్ కేంద్రాల పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు.

ప్రతి కేంద్రంలో ఆధునిక తేమ కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ బరువు యంత్రాలు, డ్రైయర్ సౌకర్యం, రైతులకు విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాటు గదులు, తాగునీరు, వంటి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు

దేవరకొండ నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో ఒక్క కేంద్రం కూడా లేని పరిస్థితి నుంచి ఈ ఏడాది ప్రతి మండలంలోనూ అనేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు

ప్రతి క్వింటాల్ వడ్లకు కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర (ఎం ఎస్ పి)తో పాటు 500 రూపాయల బోనస్ కలిపి మొత్తం 2,830 నుంచి ?3,150 వరకు (రకాన్ని బట్టి) చెల్లిస్తున్నామని తెలిపారు.

సాధారణ రకాలు, ఫైన్ రకాలు, సూపర్ ఫైన్ రకాలతో పాటు గ్రేడ్-A రకాలను కూడా పూర్తిగా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ముందస్తు ఆన్?లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుంటే స్లాట్ ఆధారంగా వాహనాలు ఆగకుండా, వడ్లు తడవకుండా



కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. రైతు వేదికలు, రైతు సమన్వయ కమిటీల ద్వారా రోజువారీ పర్యవేక్షణ కొనసాగడంతో పాటు ఎక్కడైనా ఫిర్యాదు వస్తే వెంటనే చర్య తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాల డబ్బులు ఇప్పటివరకు 100% సక్రమంగా, సమయానికి రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు

రైతు కష్టం మీద రాజకీయం చేసిన గత ప్రభుత్వం కనీసం ఎం ఎస్ పి కూడా ఇవ్వలేదని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గింజకు ఎం ఎస్ పి 500 బోనస్ ఇస్తూ, 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు.

రైతులు ఎటువంటి ఆందోళన లేకుండా తమ పంటను సమీప



కేంద్రానికి తీసుకొచ్చి అమ్ముకోవాలని, ఏ చిన్న సమస్య వచ్చినా స్థానిక అధికారులను డైరెక్ట్‌గా సంప్రదించాలని ఎమ్మెల్యే కోరారు

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి తో పాటు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,ఎంపీడీవో, డానియల్ ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుకు లోకసాని శ్రీధర్ రెడ్డి, రుక్మారెడ్డి, , మాజీ సర్పంచులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తూర్పుపల్లి గ్రామంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్

**ప్రజల సమస్యలు స్వయంగా పరిశీలన**

**రోడ్లు-విద్య-ఆరోగ్య రంగాలలో భారీ అభివృద్ధి హామీలు**

**దేవరకొండ, నవంబర్ 20(వార్త వేదిక సూర్య):**
జనహిత ఎమ్మెల్యే కార్యక్రమాలలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో 'మార్నింగ్ వాక్ విత్ పీపుల్' కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బుధవారం నాడు దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామాన్ని అధికారులతో కలిసి పర్యటించారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిశీలిస్తూ అక్కడి ప్రజలతో మాట్లాడి వారి అవసరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని. ప్రజల శ్రేయస్సు కోసం మౌలిక సదుపాయాలను విస్తరించడంలో ఏ మాత్రం రాజీపడబోమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి మరింత వేగవంతం చేస్తాం అని ఆయన అన్నారు. గ్రామంలో కీలక అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్. మెయిన్ రోడ్ నుంచి దర్గా వరకు రహదారిని విస్తరించి సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే ప్రకటించారు.

గ్రామ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, అత్యాధునిక విద్యా సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 19 ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేస్తామని, అదనంగా 20 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తూర్పుపల్లి నుంచి కోమటి తండా వరకు రహదారికి త్వరలో టెండర్ జారీ చేసి పనులను



వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రానికి సొంత భవన నిర్మాణం చేపడతామని తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో అదనపు మీటింగ్ హాల్ నిర్మాణం మరియు ప్రహరీ గోడ ఏర్పాటుకు అధికారిక అనుమతులు మంజూరు చేశారు. ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్‌కు కొత్త భవన నిర్మాణం ఆమోదించారు. గ్రామ ప్రజల కార్యక్రమాలకు ఉపయోగపడే బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు ఎమ్మెల్యే ప్రత్యేక హామీ ఇచ్చారు

పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశిస్తూ, అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలిని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు


# మత్స్యకారుల అభ్యున్నతే లక్ష్యం

**నియోజకవర్గంలోని 241 చెరువుల్లో 2 కోట్లకు పైగా చేపపిల్లల విడుదల**

**కొండభీమనపల్లి చెరువులో చేపపిల్లల విడుదల**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**దేవరకొండ, నవంబర్ 20(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మండలం కొండభీమనపల్లి చెరువు వద్ద నేడు నిర్వహించిన చేపపిల్లల విడుదల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. మత్స్య శాఖ అధికారులతో కలిసి చెరువులో నాణ్యమైన చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 241 చెరువులలో 2 కోట్లకు పైగా చేపపిల్లలను విడుదల చేస్తామని ఆయన తెలిపారు. చెరువులలో చేప పిల్లలను విడవడం మత్స్యకారుల జీవనోపాధిలో వెలుగులు నింపడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం చేపట్టిన విప్లవాత్మక చర్యగా ఆయన అభివర్ణించారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాణ్యమైన మరియు పోషకాలతో కూడిన చేపపిల్లలను పంపిణీ చేయడం ద్వారా చెరువుల జీవవైవిధ్యం పెరుగుతుందని తెలిపారు. చేపపిల్లల విడుదలతో చెరువులు పునరుద్ధరణ చెంది, చేపల ఉత్పత్తి అధికమవుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని మత్స్యకార కుటుంబాలకు అదనపు ఆదాయం లభించి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. మత్స్యకారుల ఆర్థిక స్థితిని బలపరచడం ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఆర్డీవో రమణా



రెడ్డి, ఎంపీడీవో డానియల్, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, మత్స్య శాఖ అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి,

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుక్మారెడ్డి మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ సింగం లక్ష్మి తో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.






# కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు

**నల్లగొండ, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):**
కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు అని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ అన్నారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ముగింపులో భాగంగా, గురువారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. చదువు లక్ష్యంగా పెట్టుకొని చదువుకుంటే జీవితంలో ఏది చదివిన వృధా కాదని, ఉన్నత స్థానంలో ఉంచుతుం దని, చదువు అలవాటుగా చేసుకుంటే ఆలోచన శక్తి, సృజనాత్మక పెరుగుతుందని, విద్యార్థులు కొంత సమయాన్ని పుస్తక పఠనం చేయడం వల్ల శాంతి, సహనం, చిత్తశుద్ధి అలవడుతుందన్నారు.

140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఇండస్ట్రీకి కావాల్సిన

**రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్**

వస్తువులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, మన దేశ పౌరులు బాగా చదువుకొని మన ఇండస్ట్రీలకు సంబంధించిన వస్తువులను మనమే తయారు చేసుకునే విధంగా తయారవ్వాలి అన్నారు.గ్రంథాలయంలో పుస్తక పఠనం వలన జ్ఞానం పెరుగుతుందని, తాను ఇదే గ్రంథాలయంలో మూడు సంవత్సరాలు పుస్తక పఠనం చేశానని తెలిపారు. రాతియుగం, చుక్కలు, చంద్రుడు, కథల పుస్తకాలు ,నవలలు చదివానని, విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకాలు చదివి ప్రయోజకులు కావాలని తెలిపారు.అనంతరం ఆయన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్, కార్యదర్శి బాలమ్మ, డి.ఎస్.పి స్పెషల్ బ్రాంచ్ టి. మల్లారెడ్డి, ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ యూసుఫ్ ఖాన్,ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# రాష్ట్ర ప్రభుత్వం రక్షణ చట్టాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి

**ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్ రెడ్డికి న్యాయవాదుల రక్షణ చట్టాల ఆవశ్యకతను తెలియజేసిన లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**



**హైదరాబాద్,నవంబరు 20 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆవరణలో తెలంగాణ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్ రెడ్డిని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మర్యాదపూర్వకంగా కలిసి అనేక విషయాలను చర్చించారు ఈ సందర్భంగా నర్రి స్వామి మాట్లాడుతూ ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వంతోనే మాట్లాడి రక్షణ చట్టాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని సూచించామన్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువ న్యాయవాదులకు ప్రభుత్వ న్యాయవాదులుగా అవకాశాలు కల్పించాలని సూచించారు బీసీ 42% అమలుకు కృషి చేయాలి అని సూచించారు సావధానంగా విన్న ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ నర్రి స్వామి ప్రాక్టీస్ చేయుచుని సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం యువ న్యాయవాదులకు మంచి అవకాశాలు కల్పిస్తాం అన్ని విషయాలని పరిష్కరిస్తామని తెలియజేశారు

## గుండ్రాంపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి (గుట్ట) వద్ద
# ఘనంగా కార్తీక వనభోజనాలు

**చిట్యాల, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** చిట్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం గుండ్రాంపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లొ కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక రుద్రాభిషేకం హెూమం నిర్వహించడం జరిగింది అనంతరం కార్తీక వనభోజనం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రాచీన కోనేరులు





మహిళలు కార్తీక దీపోత్సవం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా ఈ దేవస్థానంలో మొట్టమొదటిసారిగా కార్తీక వనభోజనాలు నిర్వహించడం జరిగిందని అని దేవాలయ ప్రధాన అర్చకులు రాగిచేడు జయంత్ శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్రాంపల్లి అఖిలపక్ష నాయకులు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## ప్రతి పల్లెనా ముదిరాజ్
# ఆత్మగౌరవ జెండా ఎగరాలి

**- పిడిగం నాగయ్య ముదిరాజ్**

**హాలియా, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** నవంబర్ 21 తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం మరియు ప్రపంచమత్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో ముదిరాజుల ఆత్మగౌరవ జండా ఎగరవేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ కోరారు. గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రం హాలియాలో



తెలంగాణ ముదిరాజ్ మహాసభ గోడపత్రిక ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం డైరెక్టర్ జినకల ప్రసాద్ ముదిరాజ్ నిడమనూరుమార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ఎలకాని వెంకటేశ్వర్లు ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు పుట్ట దుర్గారావు ముదిరాజ్ సీనియర్ నాయకులు కేశబోయిన దుర్గారావు ముదిరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు దుగ్యాల రాములు ముదిరాజ్ మండాది మల్లేష్ ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ కంపెనీ సహకారంతో వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు

**చౌటుప్పల్, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామంలో దివిస్ కంపెనీ సహకారంతో ప్రజల అవసరాల కోసం త్రాగునీరు రెండు వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేశారు ఏర్పాటు చేసినప్పుడు 20 లీటర్ల వాటర్ క్యాన్ రెండు రూపాయలు ఉండేది ఈ మధ్యకాలంలో ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 20 లీటర్ల వాటర్ క్యాన్ ఐదు రూపాయలు పెంచారు ఈ విషయాన్ని గ్రామ ప్రజలు నేలపట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ కు విన్నవించుకున్నారు తాను వెంటనే స్పందించి ఈ విషయాన్ని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ దృష్టికి పాలమకుల నరసింహ తీసుకెళ్లారు. పబ్బు రాజు గౌడ్ స్పందిస్తూ చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్ కు తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. వెంటనే 20 లీటర్ల వాటర్ క్యాన్ రెండు రూపాయలు చేశారు. ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజలు గమనించి సంతోషం వ్యక్తం చేస్తూ పాలమాకుల నరసింహ కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు మీకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే నా వంతు సహకారం ఉంటుందని ప్రజలకు తెలియజేశారు.



ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు భావండ్లపల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్, మాజీ వార్డ్ నెంబర్ పాలమాకుల వెంకటేష్, చిన్నం శివ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి గ్రామీణ కుటుంబసర్వే

- **పాలకులు మారినా ప్రజల బతుకులు మారడం లేదు**
- **గ్రామాల్లో గ్రామ పంచాయతీలకు పాలకవర్గం లేక సమస్యలతో సతమవుతున్న ప్రజలు**
- **ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు**

**ఆలేరు, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** గురువారం రోజున సిపిఎం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఆలేరు మండలంలోని కంది గడ్డ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఇంటింటికి గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోగ్రామీణ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో అనేక రకాలుగా అన్ని వర్గాల ప్రజల సమస్యలు నెలకొన్నాయని పాలకులు మారుతున్నారు తప్ప ప్రజల బ్రతుకులు మారడం లేదని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి మొత్తం కుంటుపడిందని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అన్నారు ప్రజలకు కావాల్సింది. గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని గ్రామంలో మొత్తం పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన



సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు గ్రామంలో అనేక మంది పేదలు తమ సొంత ఇంటి కల నెరవేరక ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలో పేదలకు సరిపడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామ పంచాయతీకి సొంత భవనం ఏర్పాటు చేయాలని గ్రామంలో ఎక్కువగా వ్యవసాయ కూలీలు ఉన్నారని ఉపాధి హామీ పనులు తమకు కల్పించడం లేదని పని కల్పించినప్పటికీ డబ్బులు అందించడంలో తాత్సారం చేస్తున్నారని ఉపాధి హామీ పనిపై గ్రామంలో పేదలు అసంతృప్తి వ్యక్తం చేశారు వ్యవసాయం చేయడానికి నీతి వసతులు లేకపోవడం అంతో ఇంతో కడుపు నింపుతున్న ఉపాధి హామీ పనులు కూడా లేకపోవడం వలన పేదలు విద్య వైద్యం కోసం పేద కుటుంబాలు లక్ష ల రూపాయలు అప్పుల్లో కూరుకు పోతున్నాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఈ సర్వే ద్వారా గ్రామంలో ప్రజల వద్ద అనేకమైనటువంటి సమస్యలు మా దృష్టికి వస్తున్నాయని భవిష్యత్తులో ఈ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ పనిచేస్తుందని తెలిపారు

ఈ సర్వే కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు సీఐటీయూ జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ శాఖ కార్యదర్శి లక్ష్మి గుగులోతు రమేష్ శీను చింటూ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 29న ఆర్డీవో ఆఫీస్ ముందు 700 సర్వేనెంబర్‌లో గుడిసేవాసుల ధర్నా జయప్రద చేయండి

**భువనగిరి, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి పట్టణంలో 700 సర్వే నెంబర్లు 107 మందికి పట్టాలు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న జాగలు చూపించక పోవడం అధికారులు పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఈనెల 29న ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నాలు జయప్రదం చేయాలని గుడ్ సేవాసుల సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి అనురాధ మాట్లాడుతూ గతంలో నాలుగు నెలల క్రితం పట్టాలి ఇచ్చిన స్థలంలో గుడిసెలు వేసుకున్నారు అధికార యంత్రాంగం సబ్ కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో పోలీసుల సమక్షంలో గుడిసె వాసులతో సిపిఎం నాయకులతో చర్చలు జరిపి నెల రోజులలో జాగాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆ స్థలాన్ని సర్వే చేసి కూడా నెల 15 రోజులు అవుతున్నా ఇంతవరకు స్థలాలు చూపించడం లేదు అట్టి స్థలంలో 100 గజాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి సర్వే చేసి అందరికీ ఇల్లు మంజూరు చేసి కట్టివ్వాలని సిపిఎం పార్టీ కోరుతున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం




పట్టణ కార్యవర్గ సభ్యురాలు కల్లూరు నాగమణి పట్టణ నాయకులు వోల్దాస్ అంజయ్య గుడిసె వాసుల సంఘం నాయకులు పిట్టల చంద్రశేఖర్ నాగరాజు లింగం కళమ్మ నాగలక్ష్మి రేణుక సుజాత అనిత తదితరులు పాల్గొన్నారు

# పత్తి మిల్లుల వద్ద బారులు తీరిన వాహనాలు

**మోత్కూరు,నవంబర్20 (వార్తావేదిక సూర్య):** కాటన్ మిల్లుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17, 18న చేపట్టిన నిరవధిక సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు పత్తి కొనుగోలు పూర్తిగా నిలిచిపో యాయి. బుధవారం నుండి పత్తి కొను గోలు చేపట్టడంతో మోత్కూరు మార్కెట్ యార్డులోని సీసీఐ కొనుగోలు వద్ద పత్తి వాహనాలు తీరాయి. మంగళవారం రాత్రి కాటన్ మిల్లుల అసోసియేషన్ (యూని యన్)తో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరప డంతో ఈ చర్చలు సఫలం కావడంతో బుధవారం నుండి పత్తి అమ్మకాల కోసం స్లాట్ బుక్ చేసుకోకపోవడంతో రైతులు కాస్థాఇబ్బందులు పడ్డారు. బుధవారం నుండి స్లాట్ బుక్ చేసుకోవడంతో రైతులు బుధ వారు రాత్రి నుండి తమ వాహనాలను సీరియల్‌గా పెట్టి నిరీక్షణ చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని దత్తప్పగూడెంలో నట రాజ్ పత్తి మిల్లు వద్ద హైవే రోడ్డు వెంట పత్తి లోడ్ వాహనాలు బారులు తీరాయి. సీసీఐ కేంద్రాలలో పత్తి కొనుగోలు ప్రారంభం కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## ఎర్ర దయాకర్ కుటుంబానికి స్నేహ చికెన్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ
# 5,00,000 రూపాయల చేయూత

**ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన ఎర్ర దయాకర్ మరణం కుటుంబానికి తిరనిలోటు.**

**గుండాల, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఇటీవల ఎర్ర దయాకర్ మహబూబ్ నగర్ జిల్లా తొర్రర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే,దయాకర్ మహబూబ్నగర్ జిల్లా తొర్రర్ ఓ స్నేహచికెన్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేసేవారు. ఈ కంపెనీలో ఇన్సూరెన్స్ ద్వారా 5,00000 చెక్కును ఎర్ర దయాకర్ భార్య రేణుక"కు గురువారం నాడు హైదరాబాద్ స్నేహ చికెన్ సెంటర్ కంపెనీలో కుటుంబ సభ్యులకు మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్,బిఆర్ యేస్ గ్రామాషాక అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్ చేతులమీదుగా చెక్ ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆ కంపెనీ నిర్వాహకులు మాట్లాడుతూ ఎర్ర దయాకర్ మాకు ఎంతో వ్యక్తిగతంగా చాలా సన్నిహితంగా ఉండేవారాని తాము ఒక మంచి వ్యక్తిని కోల్పోయమాని కుటుంబ సభ్యులతో కలసి గుర్తుచేశారు.. తన భర్త సేవలను గుర్తించి స్నేహ చికెన్ కంపెనీ నిర్వాహకులు 500000( ఐదు లక్షలు ) రూపాయలు చెక్కును సకాలంలో అందజేయడం పట్ల



నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. దయాకర్ మరణించిన సమయంలో తక్షణ సహాయం కింద అంత్యక్రియల కొరకై. 50 వేల రూపాయలు అందజేశారని దయాకర్ భార్య రేణుక తెలిపారు. ఈ కార్యక్రమంలో సుద్దాల మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్ ,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య రోజు ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో అన్నదానం



**చౌటుప్పల్, నవంబర్ 20 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ వద్ద ఈరోజు అమావాస్య రోజున అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ హాజరై తన చేతులు మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు అనంతరం అధ్యక్షుడు కామిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ అమావాస్య రోజున అన్న ప్రసాదం పంపిణీ చేయడం తన పూర్వజన్మ సుకృతమని తెలిపారు నా చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేయడం తన జన్మ ధన్యమైనదని అన్నారు ఈ కార్యక్రమంలో తడకమళ్ళ శ్రీను దాచేపల్లి శ్రీనివాస్ రాజు విజయ్ ఊర కృష్ణమూర్తి నీలా రమేష్ సముద్రాల సత్యనారాయణ గోరంటి నరసింహా రాజు జి వెంకన్న రవి జ్యువెలర్స్ శోభన్ బాబు అశోక్ తోట యాదయ్య సాయి వందనం చంద్రయ్య సూర్యనారాయణ దాచేపల్లి సుధాకర్ కృష్ణ సింగర్ కొండ శ్రీను దాచేపల్లి రఘు ఉర రవి కామ్ శెట్టి వెంకన్న సాయి కేటరింగ్ వారిచే చేయడం జరిగినది.

# కాంగ్రెస్,బీజేపీ కలిసి కేటీఆర్‌పై కుట్ర...

## కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు

## సుద్దాల బిఆర్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్



**గుండాల, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** ప్రజల తరఫున ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అక్రమ కేసులతో కట్టడి చేయాలని చూడడం మూర?త్వమే అని సుద్దాల బి ఆర్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్ ధ్వజమెత్తారు కెటీఆర్ గారిపై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడంపై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫార్ములా ఈ రేసు అంశంలో రేవంత్ రెడ్డి సర్కారు మరోసారి డ్రామాలు మొదలుపెట్టింది అని ధ్వజమెత్తారు. ఇప్పటికే రెండు మూడు సార్లు కేటీఆర్‌ను ఏసీబీ విచారించింది.ఇప్పుడు కొత్తగా మరోసారి విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడం ఏంటీ.? అని ఇదంతా కేవలం మీడియాలో ప్రచారం కోసం,డైవర్షన్ డ్రామా మాత్రమేనని అన్నారు...హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచిన కేటీఆర్ గారి పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని అన్నారు.. కాంగ్రెస్,బీజేపీలు కలిసి కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మరోసారి ప్రజల దృష్టిని మళ్లించే యత్నం అన్నారు.ఫార్ములా ఈ రేసుతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కేటీఆర్‌పై బురద జల్లేందుకు చేస్తున్న కుటిల ప్రయోగం స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు.మీ అక్రమ కేసులకు బీఆర్ఎస్ భయపడదు అని, న్యాయపరంగా,చట్టపరంగా ఎదుర్కొంటుందని అని పేర్కొన్నారు.

# డిసెంబర్ 14న వలిగొండలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం

**వలిగొండ, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశం డిసెంబర్ 14న సాయి గణేష ఫంక్షన్ హాల్,మెయిన్ రోడ్ వలిగొండ నందు నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటిఎఫ్



జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం సమావేశంలో ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఈ సమావేశములలో ప్రభుత్వ విద్యా రంగము మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఈ సమావేశాల్లో చర్చిస్తామని, వాటి పరిష్కార మార్గాలకు సంబంధించిన భవిష్యత్తు కర్తవ్యాలుగా నిర్ణయించుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.అనిత, ఎన్.వెంకటేశ్వర్లు, కే. వెంకటయ్య,అంబటి శ్రీనివాసు,ఈ. శ్రీనివాస్ రెడ్డి, సైదారెడ్డి, డి.సుమీల, ఎల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్:ఈదుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ముత్యాలు కో -చైర్మన్స్:ఎస్ అనిత సైదా రెడ్డి, కోశాధికారి ఎన్. వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు కె.వెంకటయ్య, అంబటి శ్రీనివాస్,సుమీల, క్రిష్ణవేణి, మిగిలిన సభ్యులను ఎన్నుకోవడం ఎన్నుకున్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండువగ నిర్వహించారు . శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పోచంపల్లి పట్టణ ప్రధాన రహదారుల గుండా స్వామి వారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ వాయిద్యాలు బృందాలతో అయ్యప్ప నామస్మరణలతో ఈ ప్రాంతం మారు మోగింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మేరుగు గోపాల్ యాదవ్, భక్త సమాజం కమిటీ ప్రతినిధులు తండ వెంకటేష్, రేపాక జగన్, గంగాపూరం వెంకటేష్, కొట్టం కరుణాకర్ రెడ్డి, గుండు శ్రీరాములు , బొడిగే బాబు, చిలువేరు బాల నరసింహ, రాపోలు శ్రీనివాస్, దోర్నాల గణేష్, కీర్తి సంజీవ, అరవింద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**మోత్కూరు, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరిగతతిన లారీల ద్వారా దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం నాడు తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లర్ల యజమానుల రివ్యూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ధాన్యాన్ని దిగుమతి చేసుకునేలా మిల్లర్లు సహకరించాలని కోరారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కొనుగోళ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తహశీల్దార్‌ను సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించే మోస పోవద్దని అన్నారు. మిల్లర్లు నాణ్యత ప్రమాణాలపై కొర్రీలు పెట్టవద్దని హెచ్చరించారు. అనంతరం రెవిన్యూ రికార్డులను పరిశీలించారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను, సాదాబై నామాలను త్వరితగతిన పరిష్కరించాలని తహశీల్దార్ జ్యోతిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి. జ్యోతి, ఆర్.ఐ. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణ రెడ్డి

**మోత్కూరు, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ రైతు బిళ్ళపాటి గోవర్ధన్ రెడ్డి సాగు చేస్తున్న ఆర్గానిక్ వరి పొలాన్ని గురువారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి పి .వెంకటరమణారెడ్డి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలతతో క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. అంతరించి



పోతున్న పోషక విలువలు కలిగిన దేశి వరి వంగడాలను సాగు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పంట పెరుగుదల, సాగు పద్ధతులపై తగు సూచనలు చేశారు. అనంతరం పరమేశ్వర రైస్ మిల్లును సివిల్ సప్లయర్ డిఎం హరికృష్ణతో కలిసి సందర్శించి కొనుగోలు విధానాలు, మిల్లు నిర్వాహణ రికార్డులను పరిశీలించారు. పొడిచేడు, దత్తప్పగూడెం గ్రామాల క్లస్టర్ పరిధిలో సిబిఈ క్రాప్ బుకింగ్ ఎన్‌హాన్స్‌మెంట్ కార్యక్రమం క్రింద పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించి నమోదు చేసిన వివరాలను ధృవీకరించారు. పాలడుగు గ్రామంలో పి పి సి (ప్యాడీ ప్రోక్యూర్‌మెంట్ సెంటర్) ను సందర్శించి గేట్ రిజిష్టర్ ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు మండల వ్యవసాయ అధికారి వి. కీర్తి వ్యవసాయ విస్తరణ అధికారులు టి.గోపీనాథ్, అశోక్ సింహ ప్రసాద్ వ్యవసాయ విశ్వవిద్యాలయం





పరిశోధన విస్తరణ సలహా మండలి సభ్యులు మంతపురి యాదగిరి, ఆదర్శ రైతులు వెంకన్న, మల్లయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు నుండి చేనేత కమీషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు బయలు దేరిన చేనేత కార్మికులు

**మోత్కూరు, నవంబర్ 20 (వార్తా వేదిక సూర్య):** చేనేత కార్మికుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని నాంపల్లి చేనేత కార్యాలయం ముందు గురువారం నాడు నిర్వహించే మహాధర్నాకు మోత్కూరు నుండి చేనేత కార్మికులు వివిధ వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మోత్కూరులో నిర్వహించిన చేనేత కార్మిక నిరంతరం పనిచేసినా పూట గడవక అప్పుల పాలై ఆత్మహత్యల దాక వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ పూర్తిగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా



సంఘం మండల కమిటీ.సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు మాట్లాడుతూ. కేంద్ర, ,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయంటూ విమర్శించారు. ఎన్నో నైపుణ్యంతో, ప్రతిభతో ప్రపంచస్థాయి, ప్రశంసలు అందుకున్న చేనేత కార్మికులు పాలకుల వైఫల్యాల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహకార వ్యవస్థ కుప్పకూలిపోవడం, నేసిన బట్టలు అమ్మకాలు లేకుండా పోవడం, అమలు చేయాలని, నేతన్న బీమా, త్రిఫ్ట్ పథకాల చెల్లింపులు జాప్యం లేకుండా ఉండాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశి కంటి లక్ష్మీ నర్సయ్య, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా మండల నాయకులు వేముల నర్సయ్య, నోముల రమేష్ నేత, వంగరి రాములు నేత, పసునూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**